# 0102 (A)

Total No. of Questions—**16**

Total No. of Printed Pages—**4** **Regd. No.** [redacted]

**Part II**

# TELUGU, Paper - I

**(Second Language)**

***Time : 3 Hours]*** ***[Max. Marks : 100***

గమనిక: ప్రశ్న పత్రము ప్రకారము సమాధానములను వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1×6=6

(1) కలయో వైష్ణవ .................. చింతింపగన్.

(2) కాంచన వస్తు ...................... కరుణాపయోనిధీ.

**II.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానము రాయండి. 1×6=6

(1) పరిపాలన సజావుగా సాగాలంటే ఏయే అంశాలమీద దృష్టి సారించాలో వివరించండి.

(2) చెరువులు ఎండిపోవడానికి గల కారణాల్ని వివరించండి.

**III.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

(1) సుమిత్రాదేవి రాజకీయ కార్యరంగాన్ని తెల్పండి.

(2) అసంగత భావవర్ణనల వల్ల హాస్యం ఎట్లా ఉత్పన్నం అవుతుందో తెల్పండి.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి **20** పంక్తులలో సమాధానము రాయండి. 2×4=8

(1) ఖైదీ మల్లయ్య దుఃఖం వెనుకవున్న పరిస్థితులను తెల్పండి.

(2) సమాధి స్థలం కథలోని పాత్ర చిత్రణను విశ్లేషించండి.

(3) చంగయ్య దొరలోని మార్పునకు కారణం వివరించండి.

(4) మోటుమనిషి కథ ద్వారా రచయిత అందించిన సందేశాన్ని వివరించండి.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(1) సంగర రంగమున గాతె శరణంబనినన్.

(2) చిన్ని కుమారుని అవ్వ సేయందగునే.

(3) నోచిన తల్లిదండ్రికి తనూ భవుడొక్కడె చాలు.

(4) సంతృప్తి దాని సంస్కృతి.

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2×3=6

(1) శ్రీకృష్ణుని గూర్చి గోపికలు యశోదతో ఏమని చెప్పారు?

(2) దేవయానిని పెండ్లికూతురుగా అలంకరించిన వైనాన్ని వివరించండి.

(3) రామప్ప పాఠం రాసిన సందర్భం ఏమిటి?

(4) శ్రీరాముడు దాసులైన భక్తులను ఎలా కరుణించాడు?

**VII.** ఈ క్రింది వాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2×3=6

(1) బాస్వెల్ రచన, జీవిత చరిత్ర రచనకు ఒరవడి ఎట్లా అయ్యింది?

(2) ఆనంద్‌ను ఆకర్షించిన లేఖ గురించి రాయండి.

(3) వైద్య విద్యను ఒద్దిరాజు సోదరులు ఏ విధంగా నేర్చుకున్నారు?

(4) గడియారం రామకృష్ణ శర్మ అలంపూర్ క్షేత్రాన్ని ఏ విధంగా ప్రశంసించాడు?

**VIII.** ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశకవులు/రచయితలు.) 2×3=6

(1) కంచర్ల గోపన్నను గురించి రాయండి.

(2) డా. ఎన్. గోపి రచనలను పేర్కొనండి.

(3) పి. వి. నరసింహారావు ప్రత్యేకత ఏమిటి?

(4) డా. రుక్నుద్దీన్ పరిచయం రాయండి.

**IX.** ఈ క్రింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం (పద్యభాగం) రాయండి. 5×1=5

(1) రాజు యొక్క విజయానికి ప్రధాన కారణం ఏమిటి?

(2) భాగవతం అంటే ఏమిటి?

(3) పోతన రచనలు పేర్కొనండి.

(4) శుక్రుడు యయాతికిచ్చిన వారుదములు ఎక్కడివి?

(5) బంగారాన్ని పుటం ఎందుకు పెడతారు?

(6) కంచర్లగోపన్న మేనమామలెవరు?

(7) పేరణి నృత్యం ప్రాధాన్యం ఏమిటి?

(8) తూముల గురించి కవి ఏమి చెప్పాడు?

**X.** ఈ క్రింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం (గద్యభాగం) రాయండి. 5×1=5

(1) గోలకొండ కవుల సంచికలోని కవులెందరు?

(2) సురవరం ప్రతాపరెడ్డిగారి జన్మస్థలం ఏది?

(3) సుమిత్రాదేవి ఎందుకు అరెస్ట్ అయ్యారు?

(4) ఖవ్వాలీ సంగీతం ప్రత్యేకత ఏమిటి?

(5) మోహినీ విలాసం నాటకాన్ని రాసిందెవరు?

(6) బిరుదు రాజు పరిశోధన గ్రంథం పేరు ఏమిటి?

(7) వెయ్యిస్తంభాల గుడిని ఎవరు నిర్మించారు?

(8) గాంథోళిగాడు అంటే ఎవరు?

**XI.** ఈ క్రింది వానిలో ఒకదానికి సమాధానం రాయండి. 1×5=5

(1) విహార యాత్రకు అనుమతిని కోరుతూ మీ తల్లిదండ్రులకు లేఖ రాయండి.

(2) నీటి సరఫరా గురించి అధికారికి లేఖ రాయండి.

**XII.** ఈ క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రం రాయండి. 4×3=12

(1) రాజాన్వయ.

(2) పుత్రోత్పత్తి.

(3) రసైక.

(4) అభ్యుదయము.

(5) ఉండుమను.

(6) ఏమిసేయించునో.

(7) అదేమి.

(8) రామయ్య.

**XIII.** ఈ క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. 4×2=8

(1) ఉన్నతాసనంబు.

(2) పర్వతవనములు.

(3) శుకయోగి.

(4) ముజ్జగములు.

(5) మోక్షసాధన.

(6) పరధనం.

(7) ముక్కంటి.

(8) అనుదినము.

**XIV.** ఈ క్రింది అంశాలలో ఒక దానిని గురించి వ్యాసం రాయండి. 1×5=5

(1) పర్యావరణ పరిరక్షణ.

(2) పండుగలు-వాటి ప్రాశస్త్యము.

(3) జాతీయ సమైక్యత.

**XV.** ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. 5×1=5

(1) Reading books is a good habit.

(2) We must have equal reverence for all religions.

(3) Character is the greatest wealth.

(4) When student neglects his studies he will fail in his examinations.

(5) Culture is mighty than civilization.

**XVI.** ఈ క్రింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5

దండక ప్రక్రియ లక్షణాలు తెలియని వారికి కూడా దండకమంటే ఏమిటో తెలుసు. ఆంజనేయస్వామి దండకాన్ని భక్తులు ఎంతో భక్తితో చదవటం నిత్య జీవితంలో చాలా మందికి తెలిసిందే. చదివే విధానంలోనూ, పదాల కూర్పువల్ల విరామ మెరుగని సుదీర్ఘత్వం కారణంగానూ దండకం ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో పదాల కూర్పు మిగతా రచనల కంటే భిన్నంగా ఉంటుంది. దండకం సంస్కృత సాహిత్యం నుండి తెలుగులోకి వచ్చింది. కవికుల గురువైన కాళిదాసు శ్యామలా దండకం రచించాడని చెబుతారు. తెలుగులో దండక రచన మాత్రమే చేసిన కవులు లేరు. కానీ ఇతర రచనలతోపాటు దండకాలు రచించిన కవులు ఉన్నారు. దండకాలు రచించిన తెలుగుకవుల సంఖ్య బాగా తక్కువ. అయితే చాలా దండకాలను జనబాహుళ్యంలో గుర్తింపు ఉంది. తెలుగులో తొలి స్వతంత్ర దండక కర్త బమ్మెర పోతన. రాచకొండను పరిపాలించిన సర్వజ్ఞసింగ భూపాలుని ఆస్థాన నర్తకి భోగిని కళా సౌందర్యాలను వర్ణించేందుకు చేసిన రచనే 'భోగినీదండకం.' ఇది భాగవతానికి ముందు రచన. రాజులకు తన గ్రంథాన్ని అంకితం చేసేందుకు నిరాకరించిన పోతన భోగినీదండకం వంటి రచన చేస్తాడా? అని సంశయించవలసిన పనిలేదు. ఎందుకంటే పోతన తన యవ్వనారంభంలో ఈ రచన చేసి ఉండవచ్చు. సర్వజ్ఞ సింగభూపాలుడి నుండి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి కారణంగానూ పోతన భోగినీదండకాన్ని రచించారేమో? భోగినీదండకం రచనానంతరమే పోతన వ్యక్తిత్వంలో మార్పు వచ్చి ఉంటుంది. అయితే ఒక ప్రక్రియా రూపంగా దండకాన్ని స్వతంత్ర రీతిలో పరిచయం చేసిన గొప్పతనం పోతనదే. ఒక్క కావ్య కళా దృక్పథంతో మాత్రమే చూసినట్లయితే భోగినీదండకం ఉత్తమ స్థాయి రచనే అవుతుందని కొంతమంది పరిశోధకుల అభిప్రాయం.

ప్రశ్నలు:

(1) కాళిదాసు రాసిన దండకం ఏది?

(2) దండక ప్రక్రియ ఎక్కడ నుండి వచ్చింది?

(3) భోగినీదండకాన్ని ఎవరు రాశారు?

(4) సర్వజ్ఞ సింగ భూపాలుడు పాలించిన నగరమేది?

(5) భోగినీ ఎవరు?